మురుగుకూపంగా మూసీ కాలువ

సూర్యాపేట అర్బన్ : సూర్యాపేట పట్టణంలో అంజనాపురి కాలనీ నుంచి శాంతినగర్ వరకు ఉన్న మూసీ ఎడమ కాలువ కంప చెట్లు, పిచ్చి మొక్కలతో నిండిపోయింది. దీనికితోడు పరిసర ప్రాంత ప్రజలు వేసే చెత్తాచెదారం, వ్యర్థ పదార్థాలతో నిండి మురుగుకూపంగా మారింది. సమీపంలోని ఇళ్ల యజమానులు డ్రెయినేజీ నీటిని కూడా పైపు లైన్ల ద్వారా కాలువలోకి వదులుతుండడంతో నీరంతా మురుగుమయంగా తయారైంది. నీళ్లలో కొట్టుకొచ్చే వ్యర్థాలు డ్రాప్‌ల వద్ద చిక్కుకొని పెద్దపెద్ద కుప్పలుగా పేరుకుపోతున్నాయి. అంజనాపురి కాలనీ నుంచి శాంతినగర్ వరకు మురుగు నీళ్లు నిల్వ ఉండడంతో దోమలు విపరీతంగా వ్యాప్తి చెందుతున్నాయి. అలాగే దుర్వాసనతో స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. అధికారులు స్పందించి మూసీ ఎడమ కాలువలో కంపచెట్లను తొలగించాలని, స్థానికులు కాలువలోకి వ్యర్థాలను వేయకుండా చూడాలని, కాలువను శుభ్రం చేయించాలని పలువురు కోరుతున్నారు. ఈ విషయమై ఇరిగేషన్ ఏఈ ఉమా మహేశ్వర్‌ను వివరణ కోరగా.. వెంటనే కంపచెట్లు, వ్యర్థాలను తొలగించి కాలువను శుభ్రం చేయిస్తామన్నారు.


కాలువల మధ్యలో పెరిగిన కంపచెట్లు


డ్రాప్‌ల వద్ద నిలిచిన చెత్త


ఇళ్లనుంచి కాలువలోకి వస్తున్న మురుగునీరు


ఇరువైపులా కమ్మేసిన కంపచెట్లు, డ్రెయినేజీ మురుగు వల్ల రంగు మారిన నీరు

ఆయిల్‌పామ్ సాగుపై అవగాహన


ఆయిల్‌పామ్ సాగుపై రైతులకు అవగాహన కల్పిస్తున్న హార్టికల్చర్ క్షేత్ర సహాయకుడు

మద్దిరాల : ఆయిల్‌పామ్ తోటలను సాగు చేసే రైతులు ప్రాథమిక దశలోనే తగు జాగ్రతలు పాటించినట్లయితే మంచి దిగుబడి సాధించవచ్చని హార్టికల్చర్ క్షేత్రసహాయకుడు భద్రాచలం, పతంజలి ఆయిల్ పామ్ కంపెనీ మేనేజర్ జె.రమేష్ అన్నారు. గురువారం కుంటపల్లిలో ఓ రైతు సాగు చేస్తున్న ఆయిల్ పామ్ తోటను పరిశీలించారు. అనంతరం ఆయిల్ పామ్ తోటను సాగు చేస్తున్న రైతులతో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. ఆయిల్‌పామ్ సాగులో రైతులు యాజమాన్య పద్ధతులను పాటించినట్లయితే దీర్ఘకాలం పాటు మంచి దిగుబడిని సాధించి, ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చని తెలిపారు. ఆయిల్‌పామ్ సాగుకు ఉద్యానవనశాఖ ప్రోత్సాహకాలను అందిస్తుందని, రైతులు ఈ రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. సంబంధిత కంపెనీ వారే ప్రభుత్వం నిర్ణయించిన ధరకు నేరుగా పంటను కొనుగోలు చేస్తారని తెలిపారు. దీంతో రైతులకు మార్కెట్ బాధలు కూడా తప్పుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ మేనేజర్ వి.శశికుమార్, ఫీల్డ్ ఆఫీసర్ పి.అశోక్, భద్రాచలం, రంగు ముత్యంరాజు, సుధాకర్‌రెడ్డి, కర్ణాకర్, నాగరాజు, రమేష్ పాల్గొన్నారు.

నాణ్యమైన బియ్యం ఇవ్వాలి

తిరుమలగిరి : రేషన్ షాపుల ద్వారా నాణ్యమైన బియ్యం ఇవ్వాలని సీపీఎం సీనియర్ నాయకుడు కడెం లింగయ్య అన్నారు. గురువారం ఆయన తిరుమలగిరిలో మాట్లాడారు. రేషన్ షాపుల్లో ఇచ్చిన సన్న బియ్యాన్ని వండితే అన్నం మెత్తగా ఉంటుందని, సరిగా ఉడకడం లేదని అన్నారు. సంబంధిత అధికారులు పరిశీలించి పేదలకు నాణ్యమైన బియ్యాన్ని ఇవ్వాలని కోరారు. ఆయన వెంట సీపీఎం నాయకులు పానుగంటి శ్రీను, నాగేషు, నీర్మాల యాకయ్య, లక్ష్మి, యాకయ్య పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ ఎంతో కీలకం


మాట్లాడుతున్న సర్వోత్తమ్‌రెడ్డి, పాల్గొన్న నాయకులు

భానుపురి : కాంగ్రెస్ పార్టీలో యూత్ కాంగ్రెస్ విభాగం కీలకమని ఏఐసీసీ సభ్యుడు రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఆదేశాల మేరకు గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో యువజన కాంగ్రెస్ సూర్యాపేట జిల్లా ఇన్‌చార్జ్ పాలకూర్ల రవికాంత్‌గౌడ్, అధ్యక్షుడు ఎలిమినేటి అభినయ్‌ల ఆధ్వర్యంలో జిల్లా ఎగ్జిక్యూటివ్ యూత్ కాంగ్రెస్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. యూత్ కాంగ్రెస్‌లో ఎవరైతే క్రియాశీలకంగా, సమర్థవంతంగా, చురుకుగా ఉంటారో వారికి రాజకీయంగా ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. జాతీయ రాజకీయాల్లో ఉన్న చాలామంది యూత్ కాంగ్రెస్‌లో పనిచేసిన వారేనని గుర్తు చేశారు. సోషల్ మీడియా వేదికగా పార్టీకి పెద్ద ఎత్తున ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు, మండల అధ్యక్షులు, గ్రామ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

భవనాలు నిర్మించారు.. ప్రారంభం మరిచారు

- ఆత్మకూరు మండలంలో వినియోగంలోకి రాని ప్రభుత్వ జూనియర్ కళాశాల, కేజీబీవీ భవనాలు
- నిర్మాణాలు పూర్తయి ఏళ్లు గడుస్తున్నా ప్రారంభించడంలో నిర్లక్ష్యం


కంపచెట్ల మధ్య ఉన్న కళాశాల భవనం


ప్రారంభం కాని కేజీబీవీ కళాశాల భవనం

ఆత్మకూర్ (ఎస్) : కోట్ల రూపాయల ప్రజాధనాన్ని వెచ్చించి నిర్మించిన భవనాలు ప్రారంభానికి నోచుకోకపోవడంతో నిరుపయోగంగా మారుతున్నాయి. విద్యార్థులకు సౌకర్యవంతంగా ఉండాలని దాదాపు కోటి 30 లక్షల రూపాయలతో మండల పరిధిలోని నెమ్మికల్లులో నిర్మించిన ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనం పూర్తయి మూడు సంవత్సరాలు అవుతున్నప్పటికీ ప్రారంభానికి నోచుకోవడంలేదు. దీంతో భవనం చుట్టూ కంప చెట్లు దట్టంగా పెరిగిపోయాయి. అదేవిధంగా మండల కేంద్రంలో కస్తూరిబాగాంధీ బాలికల గురుకుల పాఠశాలలో ఇంటర్ చదివే విద్యార్థినుల కోసం రెండు కోట్ల నిధులతో భవనాన్ని నిర్మించి రెండు సంవత్సరాలు అవుతోంది. కానీ ఆ భవనం కూడా ప్రారంభానికి నోచుకోలేదు. భవనాలను వినియోగంలోకి తీసుకురాకుంటే అవి శిథిలావస్థకు చేరే అవకాశం ఉంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ప్రభుత్వ జూనియర్ కళాశాల, కేజీబీవీ భవనాలను ప్రారంభించి వినియోగంలోకి తేవాలని, విద్యార్థులకు సౌకర్యవంతమైన వసతులు కల్పించాలని విద్యార్థి సంఘాల నాయకులు, తల్లిదండ్రులు కోరుతున్నారు.

వినియోగంలోకి తీసుకురావాలి



కోట్ల రూపాయలు వెచ్చించిన భవనాలు ప్రారంభించకపోవడంతో శిథిలావస్థలకు చేరుతున్నాయి. చుట్టూ కంప చెట్లు ధట్టంగా పెరిగి అసాంఘిక కార్యక్రమాలకు అడ్డగా మారుతున్నాయి. వినియోగంలోకి తీసుకొస్తే విద్యార్థులకు సౌకర్యవంతంగా ఉంటుంది.

– దండా వెంకట్ రెడ్డి, రిటైర్డ్ లెక్చరర్

వసతులు కల్పించాలి



విద్యార్థులకు సరైన వసతులు లేకపోవడంతో స్పందించిన ప్రభుత్వాలు కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి భవనాలు నిర్మించిన ప్రారంభించకపోవడంతో విద్యార్థులు అసౌకర్యాల మధ్యనే విద్యను అభ్యసించాల్సి వస్తుంది. భవనాలు ప్రారంభిస్తే విద్యార్థులకు సౌకర్యవంతంగా ఉంటుంది.

– దంతూరి సోమన్న, సామాజిక కార్యకర్త

దొడ్డి కొమురయ్యకు ఘన నివాళి


జాజిరెడ్డిగూడెంలో కొమురయ్య విగ్రహానికి నివాళులర్పిస్తున్న వివిధ సంఘాల నాయకులు

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలో గురువారం వివిధ సంఘాలు, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వేర్వేరుగా దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కొమురయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు గుడిపల్లి మధుకర్‌రెడ్డి, పోలెబోయిన కిరణ్, పులిచర్ల శ్రీరాములు, బి.యాదగిరి, బయ్యన్న, రమేష్, కృష్ణమూర్తి, జలేందర్, నర్సింగ వెంకటేశ్వర్లు గౌడ్, కిరణ్, నరహరి, తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం

ఆత్మకూర్(ఎస్) : ప్రజల సౌకర్యార్థం చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని తహసీల్దార్ శ్రీహరి కిశోర్‌శర్మ అన్నారు. గురువారం మేడి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మేడి నరసమ్మ జ్ఞాపకార్థం స్థానిక ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో మేడి ముత్తయ్య, ఎంపీడీఓ హసీం, ఎస్ఐ శ్రీకాంత్ గౌడ్, రాష్ట్ర ఉత్తమ జర్నలిస్టు అవార్డు గ్రహీత భూపతి రాములు, డిప్యూటీ తహసీల్దార్ హరిశ్చంద్ర ప్రసాద్, ఎంపీఓ రాజేష్ గౌడ్, వెంకటాచారి పాల్గొన్నారు.


చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న తహసీల్దార్

ప్రతి ఒక్కరూ భక్తిభావం అలవర్చుకోవాలి


జాజిరెడ్డిగూడెంలోని గంగదేవమ్మ ఆలయంలో పూజలు చేస్తున్న యోగానందచారి, తదితరులు

అర్వపల్లి : ప్రతి ఒక్కరూ భక్తిభావం అలవర్చుకోవాలని డీసీసీ ఉపాధ్యక్షుడు, హైకోర్టు న్యాయవాది దరూరి యోగానందచారి అన్నారు. జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలో రెండు రోజులుగా జరుగుతున్న గంగదేవమ్మ ఉత్సవాల్లో గురువారం ఆయన పాల్గొని పూజలు జరిపారు. ఈ సందర్భంగా యోగానందచారిని ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింగ శ్రీనివాస్‌గౌడ్, మామిడి సత్యనారాయణ, చైర్మన్ విజయ్, ఎల్లెంల కొమిరెల్లి, నర్సింగ కృష్ణమూర్తి, బింగి కృష్ణమూర్తి, శ్రీను, సత్తయ్య, వెంకటయ్య, భద్రయ్య, నారాయణ, అంజయ్య, జానయ్య, ప్రవీణ్, సైదులు, సురేష్, కాంగ్రెస్ నాయకులు, నిర్వాహకులు పాల్గొన్నారు.

సీసీ రోడ్ల నిర్మాణం.. తొలగిన ఇబ్బందులు


జాజిరెడ్డిగూడెం గ్రామ పంచాయతీ నుంచి హైవే వరకు నిర్మించిన సీసీ రోడ్డు


కొత్తగా సీసీ అయిన మూసీనది ఏటి రోడ్డు

- జాజిరెడ్డిగూడెంలోని పలు వీధులకు రూ.60లక్షలతో సీసీ రోడ్ల ఏర్పాటు

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలో పలు వీధులకు మహర్దశ వచ్చింది. గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద నుంచి కొత్తగూడెం వెళ్లే రోడ్డు ఇంతకాలం బురదమడుగులా మరి అధ్వానంగా ఉండేది. అలాగే గ్రామం నుంచి మూసీనది ఏటి ఒడ్డు వరకు కూడా ఫార్మేషన్ రోడ్డు కంపచెట్లతో నిండి రాకపోకలకు ఇబ్బందిగా ఉండేది. అయితే ఈ ప్రధాన రహదారుల సీసీకి నిధులు మంజూరు కాగా పనులు చేపట్టారు.

ఎమ్మెల్యే చొరవతో నిధులు..

జాజిరెడ్డిగూడెం నుంచి 365 హై వే వరకు, గ్రామం నుంచి మూసీనది ఏటి ఒడ్డున ఉన్న గంగదేవమ్మ ఆలయం వరకు తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుంచి రూ.60 లక్షలు మంజూరు చేయించగా సుమారు 1200 మీటర్ల మేర సీసీ రోడ్లను నిర్మించారు. సీసీ రోడ్ల నిర్మాణంతో గ్రామస్తులకు ఇబ్బందులు తీరాయి.

ప్రజలకు సౌకర్యంగా ఉంది



జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలో ప్రధానంగా జీపీ నుంచి హైవే వరకు, గ్రామం నుంచి మూసీనది ఏటి ఒడ్డు వరకు దారులు సరిగా లేక ఇంతకాలం ప్రజలు ఇబ్బందులు పడ్డారు. విషయాన్ని ఎమ్మెల్యే సామేల్ దృష్టికి తీసుకెళ్లగా నిధులు మంజూరు చేయించారు. దీంతో 1200మీటర్ల మేర సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టాం

– గుడిపల్లి మధుకర్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకుడు

కాటమయ్య కిట్లను సద్వినియోగం చేసుకోవాలి


కాటమయ్య రక్షణ కిట్లపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

పెన్‌పహాడ్ : గీత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రక్షణ కవచం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర కార్యదర్శి మొగదాల లక్ష్మణ్‌గౌడ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో మోకు, ముస్తాదు, తాటిచెట్టు ఎలా ఎక్కాలి అనే అంశంపై ఎక్సైజ్ పోలీసుల ఆధ్వర్యంలో మండల గౌడ సంఘం సభ్యులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ గౌడ్ మాట్లాడారు. ప్రభుత్వం అందించే శిక్షణను గీత కార్మికులు సద్వినియోగం చేసుకొని ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్త వహించాలన్నారు. తాటి, ఈత చెట్లు ఎలా ఎక్కాలి.. ప్రమాదం జరిగే సమయంలో ఎలా తప్పించుకోవాలనే అంశాలపై అవగాహన కల్పించారు. రెండో విడత కిట్లు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట బీసీ వెల్ఫేర్ అధికారి గామయ్య, ఎక్సైజ్ ఎస్ఐ సురేందర్ బెనర్జీ, ఎక్సైజ్ కానిస్టేబుళ్లు అనిల్ కుమార్, నర్మద, నరేష్, సైదులు, బెల్లంకొండ శ్రీరాములు, మడ్డి అంజిబాబుగౌడ్, మామిడి వెంకన్న, చామకూరి సైదులు, తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు కృషిచేయాలి

అర్వపల్లి : పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని అర్వపల్లి జెడ్పీహెచ్ఎ స్ హెచ్ఎం విజయలక్ష్మి కోరారు. స్థానిక జెడ్పీహెచ్ఎస్‌లో 10వ తరగతి విద్యార్థులు రూ. 10వేలతో పండ్లు, పూలు, నీడనిచ్చే మొక్కల ను పాఠశాలకు బహూకరించారు. వీటిని పాఠశాల క్రీడాస్థలంలో నాటారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విమల, రమేష్, ప్రసన్న, అంజలి, పుష్పవతి, స్వర్ణలత, ప్రశాంతి, వీరన్న, నాగయ్య, పీడీ మల్లేష్ పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులు, నిర్బంధాలను ఖండిస్తున్నాం


సూర్యాపేటటౌన్ : అరెస్టయిన నాయకులు

సూర్యాపేటటౌన్ : రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థి సంఘాల నాయకుల అక్రమ అరెస్టులు, నిర్బంధాలను ఖండిస్తున్నామని పలువురు విద్యార్థి సంఘాల నాయకులు అన్నారు. గురువారం హెచ్‌సీయూ భూముల పరిరక్షణకై విద్యార్థి సంఘాల చలో అసెంబ్లీ నేపథ్యంలో పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు ఆవుల నాగరాజు, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్ వర్మ, జిల్లా ఉపాధ్యక్షుడు అక్కినపల్లి వినయ్‌లను పోలీస్‌లు ముందస్తుగా అరెస్టు చేసి సూర్యాపేట పట్టణ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. అక్రమ అరెస్టులు, నిర్బంధాలు ముమ్మాటికీ ప్రజావ్యతిరేకమైనవని అన్నారు. కాంగ్రెస్ పాలకులు మొదట ప్రజాపాలన అని చెప్పి నేడు ప్రజలను అణచివేస్తున్నారని తెలిపారు. హెచ్‌సీయూ భూముల ఆక్రమణను నిలిపివేయాలని డిమాండ్ చేశారు.

చివ్వెంల : హైదరాబాద్‌లోని సెంట్రల్ యూనివర్శిటీ విద్యార్థులకు మద్దతు తెలుపుతున్న యువజన సంఘాల నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. గురువారం బి.చందుపట్ల గ్రామానికి చెందిన తెలంగాణ రాష్ట్ర యువజన సంఘం కార్యదర్శి అనంతుల మధు, రాష్ట్ర నాయకుడు భాస్పంగు సునీల్‌ను తెల్లవారుజామును అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు.

చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు


నూతనకల్ : మిర్యాలలో సిబ్బందితో మాట్లాడుతున్న డీఎస్పీ పార్థసారథి


సూర్యాపేటటౌన్ : డీఎస్పీ పార్థసారథిని కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్న సీఐ, ఎస్ఐలు

నూతనకల్ : చట్టాన్ని అతిక్రమించే వ్యక్తులపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని సూర్యాపేట డీఎస్పీ పార్థసారథి అన్నారు. గురువారం మిర్యాల గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామాల్లో శాంతిభద్రతలకు విఘాతం కల్గించకుండా చట్టాల ద్వారా ప్రశాంత వాతావరణంలో సమస్యలను పరిష్కరించుకోవాలని ఆయన సూచించారు. ఇటీవల జరిగిన చక్రయ్య గౌడ్ హత్య తర్వాత గ్రామంలో ఏర్పాటు చేసిన పోలీస్ పికెట్ వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ సీఐ రాఘువీర్‌రెడ్డి, ఎస్ఐలు మహేంద్రనాథ్, వీరన్న, ఎస్‌బీ సిబ్బంది రవికుమార్, రమేష్ పాల్గొన్నారు.

డీఎస్పీకి సన్మానం

సూర్యాపేట డీఎస్పీగా బాధ్యతలు చేపట్టిన పార్థసారథిని కాంగ్రెస్ నాయకులు గురువారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో సన్మానించారు. సన్మానించిన వారిలో పీఏసీఎస్ చైర్మన్ నాగం జయసుధ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి, దరిపెల్లి వీరన్న, అనంతుల శ్రీనివాస్, గోరుగంటి రాంచందర్‌రావు, ఇరుగు కిరణ్, గునగంటి వెంకన్న, వేల్పుల వెంకటమల్లు, కనకటి వెంకన్న, బద్రి పాల్గొన్నారు.

నూతన డీఎస్పీని కలిసిన సీఐ, ఎస్ఐలు

సూర్యాపేటటౌన్ : సూర్యాపేట నూతన డీఎస్పీగా బాధ్యతలు చేపట్టిన పార్థసారథిని సూర్యాపేట సీఐ వీర రాఘవులు, ఎస్ఐలు ఏడుకొండలు, సాయిరాం, సైదులు, ఆంజనేయులు, ప్రవీణ్ కుమార్ గురువారం డీఎస్పీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందించాలని వారికి సూచించారు.

విద్యార్థులకు నోట్ పుస్తకాల పంపిణీ


విద్యార్థులకు నోట్ పుస్తకాలు అందజేస్తున్న విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగులు

చివ్వెంల : విద్యార్థి దశ నుంచే ఒక లక్ష్యాన్ని కలిగి ఉండాలని రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు నాగిరెడ్డి సుదర్శన్ రెడ్డి అన్నారు. తన మనుమడు ప్రాకేత్ రెడ్డి జన్మదినం సందర్భంగా విశ్రాంతి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో గురువారం బి.చందుపట్ల ప్రాథమిక పాఠశాలలో 105మంది విద్యార్థులకు నోట్ పుస్తకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు రావెళ్ల సీతారామయ్య, పిచ్చిరెడ్డి, హెచ్ఎంలు శ్రీనివాస్, నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మహాసభను జయప్రదం చేయాలి

అనంతగిరి : అనంతగిరి మండల కేంద్రంలో ఈ నెల 12వ తేదీన నిర్వహించబోయే తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాల్గవ మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు రెమిడాల రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి దూళిపాల ధనుంజయనాయుడు అన్నారు. గురువారం మండలంలోని శాంతినగర్‌లో నిర్వహించిన జిల్లా మహాసభల సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉపాధి హామీ కూలీలకు జీవిత భద్రత కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. కూలీలకు వేతనం రూ.7 మాత్రమే పెంచి వారిని అవమానానికి గురి చేసిందన్నారు. జిల్లా మహాసభలకు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కలకొండ కాంతయ్య, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్నా చంద్రశేఖర్, సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి బద్దం కృష్ణారెడ్డి, నీలం నాగభద్రం, మాజీ ఎంపీటీసీ, కోఆప్షన్ సభ్యులు షేక్ లాలు, పేరం నర్సింహారావు పాల్గొన్నారు.

క్లుప్తంగా

జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి


మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ రాంబాబు

భానుపురి: మహనీయులైన బాబూ జగ్జీవన్‌రామ్, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ పి.రాంబాబు అన్నారు. ఈనెల 5న బాబూ జగ్జీవన్‌రామ్, 14న అంబేద్కర్ జయంతి ఉత్సవాల ఏర్పాట్లపై గురువారం సూర్యాపేట కలెక్టరేట్‌లో ఎస్సీ సంక్షేమ అధికారి లత అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో ఏఎస్పీ నాగేశ్వర్ రావు, డీటీడీఓ శంకర్, డీడబ్ల్యూఓ నరసింహారావు, టీఎన్జీఓస్ జిల్లా కార్యదర్శి శ్యామ్, వివిధ కుల సంఘాల ప్రతినిధులు శ్రీ రాములు, దశరథ, రాములు, జీడి భిక్షం, కోట గోపి, నవీన్, వీరస్వామి, రాజారావు, వినయ్, నాగయ్య, అధికారులు పాల్గొన్నారు.

ఏప్రిల్ 30లోగా పన్ను చెల్లిస్తే 5శాతం మినహాయింపు

సూర్యాపేట అర్బన్: మున్సిపాలిటీలో 2025–26 ఆర్థిక సంవత్సరానికి గాను గృహ, వ్యాపార, వాణిజ్య యజమానులు ఏప్రిల్ 30 లోగా పన్నులు చెల్లిస్తే 5శాతం మినహాయింపు ఉంటుందని మున్సిపాలిటీ ప్రత్యేక అధికారి, అదనపు కలెక్టర్ పి.రాంబాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సదవకాశాన్ని గృహ, వ్యాపార, వాణిజ్య యజమానులు వినియోగించుకోవాలని కోరారు. బిల్ కలెక్టర్‌కు లేదా మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్‌లలో పన్నులు చెల్లించి 5శాతం మినహాయింపు పొందొచ్చని తెలిపారు.

సాధారణ ప్రసవాలతో అనేక ప్రయోజనాలు

అర్వపల్లి : గర్భిణులు పీహెచ్‌సీలో సాధారణ ప్రసవం అయితే అనేక ప్రయోజనాలు చేకూరనున్నాయని మండల వైద్యాధికారి డాక్టర్ నగేష్‌నాయక్ కోరారు. జాజిరెడ్డిగూడెం మండల కేంద్రానికి చెందిన గర్భిణి మామిడాల వైష్ణవికి గురువారం అర్వపల్లి పీహెచ్‌సీలో సాధారణ ప్రసవం జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటి వరకు పీహెచ్‌సీలో 7 సాధారణ ప్రసవాలు చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ లలిత, నర్సింగ్ అధికారి సునీత, ఏఎన్ఎం సైదమ్మ, శైలజ, పగిడిమర్రి పద్మ తదితరులు పాల్గొన్నారు.

మిర్యాల సంత వేలం


వేలం పాట నిర్వహిస్తున్న అధికారులు

నూతనకల్ : మండల పరిధిలోని మిర్యాల గ్రామంలో ప్రతి ఆదివారం నిర్వహించే వార సంతకు గురువారం వేలం పాట నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ సునీత మాట్లాడారు. 2025–26 ఆర్థిక సంవత్సరానికి నిర్వహించిన వేలం పాటలో ఆరుగురు వ్యక్తులు పాల్గొనగా గ్రామానికి చెందిన వేల్పుల లింగయ్య రూ.12లక్షల 63వేలకు వేలం దక్కించుకున్నట్లు ఆమె తెలిపారు. వేలం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఇన్‌చార్జ్ సీఐ రాఘువీర్‌రెడ్డి, నూతనకల్, మద్దిరాల ఎస్ఐలు మహేంద్రనాథ్, వీరన్న పోలీసు బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు ఎ. అనిల్‌కుమార్, రాగి చెల్మయ్య, గంగరాజు, తాళ్లపల్లి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

సాయిబాబా ఆలయంలో పూజలు, అన్నదానం

అర్వపల్లి : అర్వపల్లిలోని శ్రీయోగా షిర్డీ సాయిబాబా ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు జరిపారు. అలాగే అభిషేకాలు చేశారు. భక్తులకు ఈ సందర్భంగా అన్నప్రసాద వితరణ జరిపారు. కార్యక్రమంలో కోటమర్తి శ్రీని వాస్, అర్చకుడు గిరిసాయి పాల్గొన్నారు.

డ్రెయినేజీలు నిర్మించరూ..!

తాళ్లగడ్డ : సూర్యాపేట పట్టణ పరిధిలోని శ్రీనివాసనగర్‌లో డ్రెయినేజీలు నిర్మించకపోవడంతో ఇళ్లలో వాడుకునే నీళ్లు రోడ్ల వెంట ప్రవహించి ఖాళీ స్థలాల్లో చేరుతున్నాయి. శ్రీనివాసనగర్ కాలనీలోని పలు ఖాళీ స్థలాలు మురుగుకూపాలుగా మారాయి. దీంతో దోమలు విపరీతంగా పెరిగి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని చుట్టు పక్కల ప్రజలు వాపోతున్నారు. అధికారులు స్పందించి వెంటనే డ్రెయినేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని కాలనీవాసులు కోరుతున్నారు.


ఖాళీ స్థలంలో ఉన్న మురుగు నీరు